
పడమటి గోదావరి రాగం
కథా సంపుటి
శ్రీనివాసరాజు ఇందుకూరి
CHAITANYA

**Padamati Godavari Ragam** Katha Samputi
by **Srinivasa Raju Indukuri**

First Edition: December, 2017

© Author

For Copies & Address :
**Srinivas Indukuri**
A405, Goldfinger Avenir,
Near Wakad-Hinjawadi flyover,
Wakad, Pune, Maharashtra - 411057
Ph: 9209077789
srisri.indukuri@gmail.com

Copies: 500

Book Price : Rs. 100/-

Book Publishing Works:
**JV Publications**
jyothivalaboju@gmail.com

Cover Art & Illustrations
**Chaitanya Pirapu**
Ph: 9705698950

DTP & Type Setting:
**K. Ravi Prabha**,
Cell: 96666 08835

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44

*for Copies:*
**Jyothivalaboju**
Phone: 80963 10140

& All Major Book Shops

# ఈ గోదావరి రాగాలలో...


| | | |
|---|---|---|
| 1. | తాతారావుగారి బెంజికారు | 13 |
| 2. | ఇల్లాలి సన్యాసం | 20 |
| 3. | మళ్ళీ ఆడపిల్లే పుట్టింది | 25 |
| 4. | సెల్‌ఫోన్ సుబ్బలక్ష్మి | 30 |
| 5. | జెక్కంశెట్టి సూర్రావు – ఎకరం పొలం | 35 |
| 6. | పెళ్ళిగోల | 41 |
| 7. | గోపార్రాజు గేదెల బేరం | 45 |
| 8. | నాన్నమ్మ | 55 |
| 9. | గిద్దావోళ్ళ గవర్రాజు | 60 |
| 10. | నీ స్నేహం | 68 |
| 11. | గొల్లకావిడి | 78 |
| 12. | ‘వార’ఫలం | 84 |
| 13. | ఆచార్యదేవోభవ | 89 |
| 14. | విలువ | 95 |
| 15. | మూడురూపాయలు | 101 |




# తాతారావ్వగారి బెంజికారు

**తా**తారావుకు ఎప్పట్నుంచో కారు కొనాలని తెగ మోజు. సిన్న సిన్న కార్లను సూసినప్పుడల్లా "ఇదా?ఎదవది నాలుగు లచ్చలు, ఇది కారేంటి? జవ్వాది అంజిగాడి కిళ్ళీకొట్టు డబ్బాలా ఉంది. కొంటే గింటే ఏబై లచ్చలు పెట్టి బెంజు కొనాలిగానీ, డబ్బాకార్లలో ఏముంటాదబ్బాయ్ దర్జా?" అని అందరి దగ్గరా సెబుతుండేవోడు.

ఊళ్ళో వున్న కుర్రగాళ్ళతో ఎప్పుడూ వాదనకు దిగి "బెంజును మించిన కారు పెపంచంలోనే లేదు. నాకు మీసాలు రానప్పుడ్నుండీ సూత్తన్నాను, నాలుగు మార్లు ఢిల్లీలో కార్ల ఎగ్జిబిషనుక్కూడా ఎల్లాను, నా కళ్ళముందే బోకుల్లా తిరిగిన మీ బాబులంతా కొయిటాసొమ్ములు సంపాయించీ బాగా బలిసీ, నిక్కర్లు మానేసి పేంటులేసుకునొచ్చిన పిల్లిపిసరకాయల్లారా! నాకు సెప్తారేంట్రా మీరా?" అని అన్ని ఇసయాల్లోనీ అందరికంటే ఎక్కువ తనకే తెలుసునని సెప్పుకుంటంలో తాతారావుని మించినోడు ఉభయ గోదారిజిల్లాల్లో ఎవడూ ఉండుండడు.

పైకి ''అవునురోయ్, తాతారావుగారు సెప్పిందే కరెష్టురా'' అని తలలాడించినా, సాటుకెళ్ళి "ఛీ ఈ ఎదవ నోట్లో నోరు పెట్టినా కుక్క నోట్లో

నోరు పెట్టినా ఒకటే” అనంతా తిట్టుకెళ్ళిపోయేవోరు.

తనేమీ ఇన్లేదన్నట్టు తాను పట్టుకున్న కుందేలి నాలుగు కాళ్ళను ఎనక్కి కట్టేసి, అసలు కాళ్ళే లేవు అని ఋజువు చేసే తత్వం తాతారావుది. అలాని ఊరి జనం పట్టించుకోకండా తిరిగే ఆసామాసి మనిషిగాదు తాతారావు. పచ్చింగోదారి జిల్లా నిడదోలూ, కానూరు, ఉండ్రాజరం చుట్టుపక్కలున్న ఊళ్ళలో మెరక, పల్లం, బీడు మాగానిల్తో కలుపుకుని మొత్తం ఇరవై ఎకరమూ, సఖినేటిపల్లిలో ఐదారు సోట్ల ఎటు సూసినా ఐదెకరాల ఏకముక్కకి తక్కువగాకండా, అత్తోరు కట్నంగా ఇచ్చిందాంతో కలుపుకుంటే సుమారు ఏభై ఎకరముంటాది తాతారావుకి.

సఖినేటిపల్లిలో కాల్వగట్టుకి ఆనుకునున్న అరెకరం నేలలో బంగాళా పెంకుటిల్లు, డూప్లెక్సు హౌసూ, చుట్టూ గేదెల సావిడీ, మంచి పెసాంతమైన వాతావరణంలో ఎండపొడ కూడా తాక్కుండా చుట్టూరా కొబ్బరిచెట్లతో కప్పేసుంటాది తాతారావు ఇల్లు. ఎప్పుడో ఇల్లరికపల్లుడుగా వచ్చేసి ఇక్కడే స్తిరపడిపోయిన తాతారావు, ఆ వూరి స్తితిమంతుల్లో వొకడు గావటం వల్ల, అతని బలం, బలగం చూసి బయపడేవోళ్ళు ఎక్కువే ఉన్నారా వూళ్ళో. పిల్లాజెల్లా లేకపోయినా ఎప్పుడూ ఒక ఇరవై ముప్పై మంది, పొలాల్లో పని చేయటానికి చేతికిందుండే పనోళ్ళు, నలబైదాకా ఉండే పాడావులు, గేదెల్నీ సూసుకోటానికి పదిమంది పాలేళ్ళు, ఇష్టాన్సారంగా చిర్రుబుర్రులాడిపోతా ఎగరటానికి, తిట్టింది పట్టానికీ, తిండికి వంట్టానికీ అన్నట్టుండే ఇంటావిడ జయమ్మ, ఈళ్ళందరితోనీ కళకళ్ళాడిపోతుంటాది ఆ ఇంటి పరిసరపాంతాలు.

ఎంగిలి చేత్తో కాకినిదిల్చితే ఎక్కడ తినేసి బల్సిపోద్దో, తనకి ఎక్కడ పుణ్యమొచ్చేద్దోని ఊర్లో ఎవడి గొడవా పట్టించుకోకండా ఉండే తాతారావు, కాకులు కావు కావుమనకుండానే, పొద్దు పొడవకుండానే లేచి ఇంటి గుమ్మానికి ఎడం పక్కనుండే ఖాలీత్తలంలో గుబురుగా పెరిగి, పూతతో పిటపిటలాడుతున్న గున్నమామిడి చెట్టుకింద దారేపోయేవాడు కనబడే ఇదంగా పడక్కుర్చీ ఏసుకుని, కాలు మీద కాలేసుకుని, వచ్చీరాని తెలుగు కూర్చుకుంటా పేపరు సదువుతా, లంకపొగాకు సుట్ట నోట్లో పెట్టుకుని.. ఊరి సివరున్న ఆరుమిల్లోల్ల రైసుమిల్లు పొగ్గొట్టంలా పొగొదుల్తా కనబడ్డ కుర్రోన్ని కేకేసి, రాములోరి గుడిపై మైకుసెట్టు లాంటి వాయిసుతో ప్రశ్నలమీద ప్రశ్నలేసి కుల్లబొడిసేసే తాతారావు ఇంటి




# మళ్ళీ ఆడపిల్లే పుట్టింది..!

"ఒరే ఎంకట్రావో! మీ ఆవిడకి నొప్పులొత్తన్నాయంటరా. మీ అమ్మా ఆల్లు ఆటోలో తీసుకెల్తున్నారో. నిన్ను వున్నపలంగా పక్కూరు పెద్దాస్పట్టలకి రమ్మన్నారో" అని తాటిసెత్తులో అరప కట్టుకుని బయటేపు గోడకి ప్లాస్టింగు సేత్తున్న ఎంకట్రావుకి తోట్లో బుల్లబ్బులు సైకిలుమీద గడ్డికోత్తానికెళతా కేకేసి ఇషయం సెప్పేడు. ఆ కేకిన్న ఎంకట్రావు తాపీ గమేళాలోకిసిరేసి నాలుగడుగుల్లో కర్రలెంబడి కిందికి దిగిపోయి, సైకిలేసుకుని ఇంటికి బయర్దేరేడు. ఓ పర్లాంగు దూరంఎల్లాకా కిళ్ళీకొట్టు రాంబాబుగాడు సైకిలుకు పెద్ద ఐసుగెడ్డ కట్టుకొని

ఎదురొత్తా అదే ఇషయం సెప్పేడు. మళ్ళా కొంతదూరం ఎల్లాకా సంతకి గేదెల్ని తోలుకెళ్తున్న సూరయ్యతాత గూడా అదే ఇషయం సెప్పి కంగారెట్టేసేడు. అలా దారెంబడి అదే ఇషయం కనబడ్డోళ్ళంతా సెబుతున్నకొద్దీ ఎంకట్రావు యమా టెన్సన్‌తో సైకిలు స్పీడు పెంచేత్తా తొక్కేత్తున్నాడు. సెమటలట్టేసి మొకంనిండా కారిపోతున్నా పట్టించుకోకుండా ఏదో ఆలోచన్లో తొక్కేత్తూనే వున్నాడు. అలా కంగార్కంగార్గా ఇంటికి సేరుకున్న ఎంకట్రావు సైకిలు స్టాండెయ్యకుండా వంటవసారా పాకకి ఆనించేసి, గెడేసున్న ఇంటితలుపు సప్పుడు కాకండా నెమ్మదిగా తీసి దొంగోడు దూరినట్టు ఇంట్లోకి దూరాడు. ఆళ్ళావిడ పడుకుంటున్న మంచం మీదున్న బొంతకింద సెయ్యెట్టి కుంకంలో ముంచిన నిమ్మకాయలు, తాయత్తూ తీసి జేబులో కుక్కుకున్నాడు. గుట్టుసప్పుడు కాకండా సైకిలు తీసుకుని పక్కూరు బయల్దేరేడు.

❖ ❖ ❖

ఎంకట్రావు ఆ ఊళ్ళో పెద్ద తాపీమేత్రి. అప్పటి కాలంలో సబ్సిడీ ఇల్లు కాన్నుండి మొన్నటి గవర్నమెంటోరి హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ సగ్రుహ వరకూ ఊళ్ళో అందరి డాబాలు కాంట్రాట్టుకు తీసుకుని కట్టించిచ్చినోడే. ఆళ్ళూళ్ళో ఆంజనేయసాములోరి గుడికాన్నుంచి పంచాయితీ డ్రైనేజిలు, వూరి నడిమద్దెనున్న రాయిసెట్టుకింద నూతిపల్లెం, దూడల్రేవులో మెట్లు... ఇలా ఒకటేంటి ఆ వూళ్ళో సిమ్మెంటుతో కట్టిన ఏ సిన్న దిమ్మైనా ఎంకట్రావు సేయి పడకుండా పని కాలేదు. ఎవరి దగ్గర తగ్గట్టుగా ఆళ్ళకి పనులు సేసి పెడతా, ఎవరితోనూ గొడవ పడకండా అందరి తల్లో నాలికలా ఉంటావుండే మంచి మనిషి ఎంకట్రావు.

ఎంకట్రావు తండ్రి సిన్నప్పుడే చనిపోటంతో కూలిపని చేత్తా పెంచుకొచ్చింది ఆళ్ళమ్మ సెంద్ర. దగ్గర సుట్టరీకంలో అమ్మాయైతే చెప్పినట్టు పడుంటుందని పట్టుబట్టి మరీ సుబ్బలచ్చిమిని కోడలుగా తెచ్చుకుంది సెంద్ర. ఇంత ముద్దతింటా ఓపికున్నప్పుడు కూలిపనికెళతా ఎంకట్రావుతోబాటే వుంటుంటుంది సెంద్ర. మనిషి మంచిదే అయినా, ఏ ఇషయమైనా తన్జెప్పినట్టే నడవాలంటది. మహా మాటకారి. గడ్డుమనిషి.

ఎంకట్రావు, సుబ్బలచ్చిమికి రెండేళ్ళకితమే కవలాడపిల్లలు పుట్టేరు. ఆపరేషను సేయించేద్దాం అంటే ఇనకుండా ఈసారి వారసుడుడతాడు. నీకేం




# జెక్కంశెట్టి సూర్రావ్వు- ఎకరం పొలం

మిట్టమద్యాన్నం... ఎండు కొబ్బరాకులు మంటేసినట్టు ఎండ భగభగలాడి పోతుంది. రోహిణీ కార్తి కావటం వల్లేమో ఏడి గాలి ఈస్తా వుంది. ఆ గాలికి.. కాలిన పెనం మీద నీళ్ళు జిమ్మితే బుస్సుమన్నట్టు ఒంటిమీద చెమట కూడా బుస్‌మని ఆవిరైపోతుంది. మినువులూ పెసలూ కలిపి జల్లిన ఎకరం చెక్కలో చిన్న చిన్న మొలకలు లేచినియ్యి. బోదికి అడ్డంగట్టి, చేలోకి నీళ్ళెక్కించి, యూరియా జల్లుతున్నాడు జక్కంశెట్టి సూర్రావు.

"ఏదోటి పడతాం. ఏరెట్టెయ్యండీ, ఆడితో నేను పల్లేను" అన్న చిన్నకొడుకు రామారావు మాటలే ఇంకా చెవుల్లో గింగిరీలు కొడతా తిరుగుతున్నాయి.

"ఇన్నాళ్ళు కలిసున్నాం గదరా. నేను పోయేకా ఏరడండి. అప్పటిదాకా ఈ మాటెత్తితే నా మీదొట్టే" అని ఒట్టెట్టుకుని సర్దిచెప్పి ఇద్దరి కొడుకుల నోళ్ళూ మూయించేసాడు సూర్రావు. ఏదో పెద్దోడని మాటిని ఎళ్ళిపోయేరుగానీ, ఇద్దరూ కలిసుంటారని నమ్మకం సూర్రావుకి కలగటం లేదు.

సూర్రావుకి ఇద్దరు కొడుకులు. పిల్లలు చేతికందే టైముకే ఇంటావిడ ఫుటో గోడెక్కేసింది. సూర్రావు చిన్నప్పట్నుండీ ఉల్లిపాయలు, కూరగాయలూ పక్కూళ్ళల్లో రైతుల్దగ్గర టోకు ధరక్కొనేసి, ఊరిసంతలో అమ్మే ఏపారం చేత్తుండేవోడు. అలాగే సంపాయించి, ఓ ఎకరం పొలం గొన్నాడు. ఇద్దరు కొడుకులకూ పెళ్ళిళ్ళు చేసి, ఓ రెండు వాటాల ఇల్లు కట్టిచ్చేడు. ఇంటరుగుమీదే మంచమేసుకుని పడుకుంటా, ఓపికున్నప్పుడు పొలంపనులూ, ఏపారం చేత్తా కాలం గడిపేత్తుంటాడు సూర్రావు. కొడుకులిద్దరికీ అదే ఏపారం నేర్పించేడు. అతనికున్న పలుకుబడి, నమ్మకం మూలానా ఆళ్ళిద్దరి బిజినెస్సూ బాగానే సాగింది. ఇద్దరూ బాగా సంపాయించడం మొదలెట్టేరు. లచ్చిందేవి తాడవమాడింది. పట్టిందంతా బంగారమయ్యింది. ఆ ఇంటి గడప బంగారం రంగులో మెరిసిపోయింది. డబ్బు చేతులో ఆడ్డంతో ఇది నాదీ, ఇది నీదీ అని ఇద్దరి మద్దెనా తేడాలొచ్చేయటం మొదలెట్టేయి. అప్పుడుదాకా ఉమ్మడికుటంబంగానే కలిసున్నోళ్ళ మద్దెన చిన్న చిన్న గొడవలు మొదలయ్యేయి.

ఓ రోజు పొద్దున్న కొడుకులిద్దరికీ మాట తేడాలొచ్చి ఇంట్లో మెడామెడా ఏసుకున్నారు. ఎలాగోలా సర్దిచెప్పిన సూర్రావు, ఆ గొడవ గురించే ఆలోచిత్తా ఏదీకానేల పొలానికొచ్చి ఎండాకొండా తెలీకుండా చేనుకు మందేయటం మొదలెట్టేడు. రిసొండుతో బుర్రలో తిరుగుతున్న మాటలు ఒక్కసారిగా ఆగిపోయాయి. కళ్ళు భైర్లు గమ్మేత్తున్నాయి. సుట్టూ సిమ్మసీకటైపోయింది. సేతులూ కాళ్ళు పట్టొదిలేత్తున్నాయి. సేత్తో అట్టుకున్న యూరియా బుట్ట జారి కిందడిపోయింది. ఎండదెబ్బ తగిలేసి, చెట్టుమీదనుండి రాలిపోయిన పిట్టలాగా గట్టుమీదనుండి పంటబోదిలో దబ్బుమని కూలబడిపోయేడు సూర్రావు. అరిటిబొంత కాల్లోకి గిట్టేసినట్టుగా ధుభ్మని ఇనిపించిన సౌండుకు పక్క చేళ్ళో రాలిపోయిన వరిగింజల్ని పొడుచుకు తింటావున్న చిలకలూ, గోరింకలూ, పంటపిచ్చుకలూ బెదిరిపోయి పైకెగిరిపోయేయి.




# గోపాల్రాజు గేదెల బేరం...

సాయంత్రం ఏల ఎర్రసెందనం రంగులో నిగనిగలాడిపోతున్న సూరీడు ఈ రోజుకు ఇక సెలవన్నట్టు టాటా సెబుతా దూరంగా వున్న కొబ్బరిసెట్ల ముసుగులోకి దూరిపోతున్నాడు. పక్కూళ్ళో వున్న స్పిన్నింగు మిల్లులో సాయంత్రం షిఫ్టులు మారటం కోసం ఏసే సైరెన్ కూత కూడా ఇనబడిపోయింది. పాలేరు పాపారావు మైనంపాటోళ్ల పాకలకాన్నుండి తీసిన పాల క్యాను సైకిలుకి కట్టుకుని ఎల్తున్నాడు.

ఈటిల్లో ఏదన్నా ఒక్క సెనం అటుఇటు అవుతాయేమోగానీ, సూరయ్యతాత బ్యాచ్ మాత్రం రాయిసెట్టు కిందున్న నాపరాయి బల్లపై టంచనుగా టైముకొచ్చి కూచోటం మాత్రం ఒక్క సెనం కూడా లేటవ్వదు. సూరయ్య తాత, కొత్తోళ్ళ అప్పారావు, మిలట్రీ రంగారావుగారు ముగ్గురూ తల పండిపోయిన పెద్దోళ్ళు.

సాయంత్రం అవగానే రాయిసెట్టుకింద పిచ్చాపాటీ మాటలకోసం భోజనాలు కానిచ్చేసి కొబ్బరీను పుల్లతో పళ్ళు కుట్టుకుంటా వచ్చేత్తుంటారు. దారేబోయేవోళ్ళని ప్రశ్నలడిగి బుర్రల్దినేత్తుంటారు. ఎవడూ దొరక్కపోతే జాడీ ఆటా, పులీ మేకా ఆడుకుంటా కాలచ్చేపం చేసేత్తుంటారు. ఈళ్ళ నోట్లో నానని ఇషయం అంటూ ఏదీ వుండదు. పెపంచలోవున్న పెతీదీ ఈళ్ళ మాటల్లో టాపిక్కే. సీకటి పడ్డంతో ఎవడో కుర్రోడ్ని కేకేసి ఈదిలైట్లేయించేడు సూరయ్య తాత. ఆ ఈది లైట్లకాంతిలో నాపరాయిపై రుబ్బురోలుకు గంట్లు కొట్టేవోడితో స్టాండర్డుగా గీయించిన జాడి ఆట గళ్ళలో రాళ్ళు సర్దుతా వున్నాడు కొత్తోళ్ళ అప్పారావు.

“ఒరే.. సూరిగా, గోపాల్రాజు కనిపించేడేంట్రా ఈ రోజా. రేపాడు ఏల్పూరు సంతలో గేదిని కొంటాడంటా. నిన్నో టముకేత్తా అందరికీ సెప్పేత్తున్నాడ్రా” అని మిలట్రీ రంగారావుగారు సూరయ్య తాత్తో అన్నాడు.

“ఆడేం మేపగలడండే. అయితే గియితే పాలేర్నెట్టి మేపిత్తాడేమోనండే” అన్నాడు సూరయ్య తాత.

“అదేమాట ఎవడో అంటే పాలేర్నెట్టి మేపింతేనే గేదిని కొనాలా అని అరువు దెబ్బలాటెట్టేత్తున్నాడురోయ్. అది సూసేవు గాదు. ఆడే మేపుతాడంటా. అదే కదా మరి అసలు ఇషయం. బడాయి, సెప్పినంత సులువనుకుంటున్నాడు. ఈ గేది దెబ్బతో ఆడి బడాయంతా వదిలిపోవాల్రా” అని మిలట్రీ రంగారావు కాళ్ళు నాపరాయి బల్లపై సర్దుకుని బాసమటమేత్తా అన్నాడు.

“హ హ్హా హ్హో. నిజమేనండే” అని అంతా పగలబడి నవ్వుకున్నారు. ఈళ్ళ పిచ్చాపాటీ మాటల్లో ఈ రోజు మొదట గోపాల్రాజు టాపిక్కు వచ్చిందంటేనే గోపాల్రాజు సిన్నా సితకా మనిషి గాదని అర్థమవుతాది. గోపాల్రాజు గురించి సెప్పుకుంటూ పోతే చానా వుంది. అందరూ అతను సెప్పే బడాయి కబుర్లు ఇనీ ఇనీ అతనికి బడాయి గోపాల్రాజని పేరెట్టేరు.

గోపాల్రాజు ఆ వూళ్ళో నాలుగెకరాలున్న ఓ చిన్న రైతు. అందర్లా గాకండా కాస్త ఏసకట్టం మనిషి. ఏదైనా సరే నేనే సెయ్యగలను. నేను సేసినట్టు ఎవడూ సెయ్యలేడని సెప్పుకుంటా నలుగుర్లో తనకో డిఫరెంట్ స్టైలుండాలని తాపత్రయపడే మడిషి . ఆ తాపత్రయమే తప్ప, ఎప్పుడూ ఎక్కడో సోట దక్కాముక్కీలు తింటా




# నీ స్నేహం...

ట్రైన్ కూత వేస్తూ చిన్న కుదుపుతో బయలుదేరింది బండి. లగేజంతా సర్దిపెట్టుకుని, చిన్న బ్యాగ్ పక్కన పెట్టుకుని చెవిలో హెడ్ ఫోన్స్ పెట్టుకుని పాటలు వినడం మొదలుపెట్టాడు. అతని పేరు శశి, సిటీలో ఉద్యోగం. సెలవు దొరకడంతో సొంత వూరుకి బయలుదేరాడు. మంచి ఎమోషనల్ సాంగ్స్ వినడం అతనికి ఇష్టం. అవే పిచ్చిగా వింటుంటాడు. ఒకే పాట పది సార్లు విని వినీ బోర్ కొట్టింది. బ్యాగ్‌లో నుండి వాటర్ బాటిల్ తీసి రెండు గుటకలు వేసాడు. పక్కనే ఉన్న పుస్తకం చూసి, హెడ్ ఫోన్స్ తీసేసి చదవడం మొదలుపెట్టాడు. ఖాళీ ఉన్నప్పుడల్లా తన జీవితంలో మరవలేని విషయాలు పుస్తకంలో వ్రాసుకోవడం అతనికి అలవాటు. అప్పుడప్పుడూ అవి చదివి పాత జ్ఞాపకాలతో ఆనందిస్తుంటాడు.

❖ ❖ ❖

నేను మరువలేని నా స్నేహితుడు విజయ్. వాడిని ముద్దుగా విజ్జిగాడు అని పిలుస్తా. వాడు మావయ్య కొడుకే. నాకన్నా నెలలు చిన్న, కాబట్టి మాకిద్దరికీ బాగా కుదురుతుంది ఆటాపాటా. ఐదో తరగతిలోకి రాగానే చదువుకి టాటా చెప్పాడు. మొండివాడిలా బడి మానేసి పొలంపనుల్లో పడ్డాడు. వాడిని చూసి

నాకూ స్కూలుకి వెళ్ళాలని వుండేది కాదు. కొన్ని రోజులు ఏదో వంక పెట్టి మానేసేవాడిని కానీ, ఇంట్లో అమ్మా, నాన్నా భయంతో స్కూలుకెళ్ళక తప్పేది కాదు. ఎప్పుడు ఇంటికి వచ్చిపడిపోదామా, విజ్జిగాడితో కలిసి ఆటలాడుకుందామా అని ఉండేది. స్కూలు నుండి ఇంటి సందులోకి రాగానే పరుగెత్తుకుంటూ పుస్తకాలు విసిరేసి, 'విజ్జిగా..' అంటూ వెళ్ళిపోయేవాడిని ఆటలకు. రెండు మూడు గంటలు ఆడి ఇంటికి చేరుకునేవాడిని. రాత్రి తొమ్మిదింటివరకూ సాగేవి మా ఆటలు.

మా వూరి రామాలయం వెనుక కొంత ఖాళీ స్థలంలో కందమొక్కలు ఉండేవి. అందరం పంటలు వేసుకుని ఓడినవాడు దొంగ, మిగతావాళ్ళు ఆ కందచెట్ల కింద చీకటిలో దాక్కునేవాళ్ళం. కటిక చీకటి భయం అసలుండేది కాదు. దొంగ పట్టినవాడికి ఎవరూ దొరకక కన్నీళ్ళొచ్చేవి. ఈ రోజు ఎవరూ దొరకకపోతే తరువాత రోజు కూడా అదే ఆట కొనసాగేది.

పంటలు వేయడంలో విజ్జిగాడు కొన్ని మ్యాజిక్కులు చేసేవాడు. ఎలా పంటలు వేయాలో నాకు చెప్పేవాడు. నేను ఎప్పుడూ దొంగ అవకుండా దాటేసేవాడిని. ఎవడో ఒకడిని బలి చేసేసి ఏడిపించేవాళ్ళం. ఒక్కొక్కసారి మా మ్యాజిక్కు పనిచేయక విజ్జిగాడు దొంగయ్యేవాడు. అందరూ దాక్కొనే ముందు "ఒక ఐదు నిముషాలు దాక్కొని వచ్చేసెయ్ ఇంటికి పోదాం" అని చెవిలో చెప్పేవాడు. చక్కగా ఇంటికి పోయేవాళ్ళం ఎవరికీ తెలియకుండా. పాపం మిగిలినవాళ్ళంతా కంద మొక్కల మధ్య పాకుతుండేవారు.

ఇంటికి రాగానే ఎక్కడ గోక్కుంటే అమ్మ తిడుతుందో అని ఇబ్బంది పడుతూ చాటుగా గోక్కునేవాడిని. అది గమనించడంతో మొదలయ్యేవి అమ్మ అక్షింతలు. "మళ్ళీ ఆ డొంకల్లో తిరిగొచ్చావా? ఉండు నాన్నతో చెబుతా నీ పని" అని.

నాన్న వచ్చేసరికి ముసుగు తన్నేసేవాడిని, మళ్ళీ నాన్న లేచేసరికి స్కూలుకెళ్ళి పోయేవాడిని. ఎప్పుడైనా ఆదివారాల్లో పడేవి తిట్లన్నీ. అదీ మన టైము బాగోక నాన్న ముందు మా ఆటల విషయాలు మా ఇంటికొచ్చిన మావయ్యల పిచ్చాపాటీ మాటల్లోకొచ్చినప్పుడు.

ఇక వేసవి సెలవుల్లో మాకు పొద్దే తెలిసేది కాదు, ఎండాకొండా తెలియకుండా పొలాల్లో తిరిగేవాళ్ళం. ఎండిపోయిన ఏటిగట్టు ఇసుకల్లో మనుషులు దూరేటంత సొరంగాలు తీసేవాళ్ళం. ఆ గట్టు చాలా ఎత్తుగా ఉండేది. ఒకడు




# విలువ

"సరేరా, ఉంటాను. బస్సు బయలుదేరేలా ఉంది. అందరినీ అడిగినట్లు చెప్పరా. ఫోన్ చేస్తాలే" అని వెళుతున్న బస్సుతోపాటు వడివడిగా అడుగులు వేస్తూ స్నేహితుడిని సాగనంపాడు శంకర్. అతనికి సెలవు దొరకలేదు. ఎప్పుడు సెలవు అడిగినా ఆఫీసులో కొత్త వర్కు చెబుతుంటాడు వాళ్ళ మేనేజరు. తెలిసిన వాళ్ళందరికీ సెలవులు దొరికాయి. ఇంటికి వెళ్ళిపోయారు. 'రూమ్‌లో ఒంటరిగా ఉండాలిరా దేవుడా ఐదురోజులు. చచ్చాం' అని మనసులో అనుకున్నాడు.

రాత్రి పదకొండు కావస్తుంది. 'ఏంటిరా బాబు ఇంత ఆకలిగా ఉంది? మధ్యాహ్నమే కదా కడుపు నిండుగా తిన్నాం. మళ్ళీ ఆకలి మొదలు. ఇంకా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Padamati+Godavari+Ragam**

* * *